విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 02, జనవరి 2023

ఎస్‌టియు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - అనంతపురం అర్బన్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ముందుగా ఎస్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సూర్యుడు, రమణా రెడ్డి, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్ నేతృత్వంలో యూనియన్ నాయకులుజిల్లా కేంద్రంలోని సీపీఐ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు.ఈ నేపథ్యంలో ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ జిల్లా కార్యదర్శి జాఫర్ ఇతర నాయకులతో కలసి కొత్త సంవత్సర వేడుకలకు హాజరయ్యారు. భారీ కేక్ ను కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం పలు నిరుపేద కుటుంబాలకు నూతన వస్త్రాలు వితరణగా ఇచ్చారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున జిల్లా కార్యవర్గ సభ్యులు రాజా రెడ్డి, శ్రీరాములు, లింగమయ్య, రామక్రిష్ణ,ఎ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు,జిల్లా అధ్యక్ష కార్యదులు కుల్లాయ్ స్వామి,చిరంజీవి, నగర సహాయ కార్యదర్శి అల్లీపీర ఎస్టీయు రాష్ట్ర నాయకుడు రామాంజినేయులు,సీనియర్ నాయకులు సూర్య నారాయణ గౌడ్ రాష్ట్ర కౌన్సిలర్ సోషియల్ మీడియా కన్వీనర్ ఫణి భూషణ్,ఉపాధ్యాయవాణి కో కన్వీనర్ కిషోర్, జిల్లా,మండల, మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు రామకృష్ణ, వేణు, శ్రీనివాసులు, మురళి, నరసింహులు, బాబ్జీ నాయక్, ఎం శ్రీనివాసులు,దివాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం వైద్య ఆవిష్కరణలకు నాంది కావాలి

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : నూతన సంవత్సరం వైద్య రంగంలో కొత్త ఆవిష్కరణలకు నాంది పలకాలని, వైద్య విద్యార్థులు పరిశోధనాత్మకంగా వైద్య విద్యను చదవాలని, మానవాళికి ఉపయోగపడే విధంగా వైద్య విద్యను ప్రజలకు అత్యంత దగ్గరగా తీసుకు వెళ్లేలా వైద్య విద్యను కొనసాగించాలని అప్పుడే మనం చదివిన చదువుకు సార్ధకత చేకూరుతుందని వైద్య విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ ప్రసంగించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మై రెడ్డి నీరజకు వైస్ ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయ సిబ్బంది, ఆఫీసు సిబ్బంది, మెడికల్ స్టూడెంట్ లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు, హౌస్ సర్జన్ లు పుష్పగుచ్చాలతో పండ్లతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2022వ బ్యాచ్ ఫ్రెషర్ మెడికల్ స్టూడెంట్ లు ప్రిన్సిపాల్ డాక్టర్ నీరజ తో కేకు కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ సుబ్రహ్మణ్యం, అనస్థీషియా ప్రొఫెసర్ డాక్టర్ నవీన్ కుమార్, డెర్మటాలజీ హెచ్ ఓ డి డాక్టర్ కిషోర్ కుమార్, పెతాలజీ అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ భవాని, డాక్టర్ శ్రావణి, ఫోరెన్సిక్ మెడిసిన్ హెచ్ఓడి డాక్టర్ శంకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, ఆఫీసు సూపరింటెండెంట్ రవికుమార్, సిబ్బంది దామోదర్, మస్తాన్ బాబా, నారపరెడ్డి, పద్మనాభం, మల్లికార్జున, రవి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

అవ్వ తాతల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - తాడిపత్రి : అవ్వ తాతల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నాడని వైసిపి మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎస్.ఎన్. ఆలీబాబా పేర్కొన్నారు. పట్టణంలోని నందలపాడులో ఆదివారము నూతన సంవత్సరం సందర్భంగా వాలంటీర్ ద్వారా కొత్తగా పెంచిన పెన్షన్ ను పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసిపి మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎస్.ఎన్. ఆలీబాబా పాల్గొని వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో అవ్వ తాతలకు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ మూడవ విడత అవ్వ తాతలకు పెన్షన్ పెంచి భరోసా కల్పించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా ఇంటింటికి పెన్షన్, నవరత్నాల పేరుతో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఒక్క వైసీపీ ప్రభుత్వానికి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్, వృద్ధులు పాల్గొన్నారు.

కొత్త ఏడాదిని ప్రజలకు చక్కటి జ్ఞాపకంగా అందిద్దాం

విశాలాంధ్రబ్యూరో - అనంతపురం : నిబద్ధతతో పని చేసి జిల్లా ప్రజలకు కొత్త ఏడాదిని చక్కటి జ్ఞాపకంగా అందిద్దామని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఉద్యోగులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఉన్నతాధికారులు జిల్లా కలెక్టరుకు శుభాకాంక్షలు తెలిపారు. తనను వ్యక్తిగతంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఉన్నతాధికారులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గడచిన రెండు, మూడేళ్లుగా కరోనా భయం ప్రపంచంతో పాటూ జిల్లా ప్రజలను వెంటాడిందన్నారు. 2022 సంవత్సరంలో కోవిడ్ గాయాల నుంచి పూర్తి స్థాయిలో కోలుకోగలిగామన్నారు. నూతన సంవత్సరంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాలో అభివృద్ధిని పరుగులు పెట్టించాలన్నారు. జిల్లా ప్రజల జీవితాలను మరింత మెరుగుపరిచేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా ప్రజలంతా శుఖ శాంతులతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

ప్రభుత్వ విప్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

విశాలాంధ్ర - డి.హీరేహాళ్ : మండల వైకాపా నాయకులు ఆదివారం నూతన సంవత్సరంను పురస్కరించుకొని నియోజకవర్గం కేంద్రానికి వెళ్లి ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాపు చేలుత మీదుగా కేక్‌కట్ చేయించి మిటాయిలు పంచి పెట్టుకున్నారు. ఈ కొత్త సంవత్సరంలో మండల అభివృద్ధికి, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని, ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వన్నూరుస్వామి, మార్కెట్‌యార్డు ఛైర్మెన్ బోజరాజునాయక్, సర్పంచులు జాజరకల్లు శ్రీనివాస్‌రెడ్డి, గొడిశెలపల్లి రాళ్ల తిమ్మారెడ్డి, మల్లికార్జున, ఓబుళాపురం విజయగౌడ, తొండే వెంకటేశులు, జాజరకల్లు వెంటకటేష రెడ్డి, గొల్ల సురేష్, బోయ నాగ, ఎంపిటిసి ఎర్రిస్వామి, కల్యం సురేష్, నాగరాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - యాడికి : యాడికి మండల కేంద్రంలోని వెంగమనాయుడు కాలనీలో ఆదివారం జనసేన మండల కన్వీనర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో 2023 నూతన క్యాలెం డర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడు తూ 2023 నూతన సంవత్సర సందర్భంగా వెంగమా నాయుడు కాలనీలో క్యాలెండర్లను పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ఈ క్యాలెండర్లను రూపొందించామని మండల కన్వీనర్ సునీల్‌కుమార్ పేర్కొన్నారు. వీటితోపాటు జనసేన పార్టీ చేపట్టిన అనేక కార్యక్రమాలను ప్రచురించినట్లు తెలిపారు. క్యాలెండర్లతో పాటు జనసేన పార్టీ గుర్తు అయినటువంటి గాజు గ్లాసులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కోడి మణి కిషోర్, వెంగమనాయుడు కాలనీకి చెందిన జన సైనికులు మధు ఆచారి, నాగభూషణం,మల్లికార్జున, వెంకటేష్, మహేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా శుభాకాంక్షలు

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్ : రాజకీయ పార్టీలకతీతంగా రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప స్వగృహంలో ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు పరంపరం కొనసాగింది. ఆయనకు ఆదివారం వాల్మీకి సంక్షేమ సేవాసమితి సభ్యులతో పాటు రాయదుర్గం నియోజకవర్గం లోని ప్రజలు, బంధుమిత్రులు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. సాంప్రదాయ ప్రకారం ముందుగా వాల్మీకి అధ్యక్షుడి స్వగృహం ఆవరణలో అందరూ కుల మతాలకతీతంగా కేక్ కట్ చేసి పూలమాలలు వేసి, శాలవాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు అందరికీ తిరిగి శుభాకాంక్షలు తెలుపుతూ మితాయిలు పంచారు. రాయదుర్గం నియోజకవర్గం లోని డి. హీరేహాళ్, గుమ్మగట్ట, బొమ్మనహాల్, కనేకల్లు, రాయదుర్గం రూరల్, రాయదుర్గం టౌన్, సమీపంలోని కర్ణాటక ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన ప్రజలకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

వాడవాడలా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - విడపనకల్లు : మండలపరిధి 18 గ్రామాలలో 2023 ఆంగ్ల సంవత్సర వేడుకలు ఆదివారం వేకువజాము నుంచి ఘనంగాప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా వైసిపి మండల కన్వీనర్ బసన్న, జడ్పీటీసీ హనుమంతు, ఎంపిపి కరణం పుష్పవతి భీంరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, మండల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రముఖ నాయకులకు, పెద్ద ఎత్తున ఆయా పార్టీల శ్రేణులు, అభిమానులు పలువురు హాజరై స్వీట్లు పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు. వారి నివాసాల వద్ద, పార్టీ కార్యాలయాల వద్ద న్యూ ఇయర్ కేకును కట్ చేసి కేకులు, స్వీట్లు పంపిణీ చేస్తూ ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

విశాలాంధ్ర నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - రాయదుర్గం : రాయదుర్గం పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి

లావణ్య చేతుల మీదుగా కోర్టు ఆవరణం నందు రాయదుర్గం నియోజకవర్గం విశాలాంధ్ర దినపత్రిక మండల విలేకరులు, సిపిఐ పార్టీ నాయకులు, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి యువజన సంఘాలు సమక్షంలో విశాలాంధ్ర నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి లావణ్య మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక అక్షరాక్షరం అభ్యుదయం, ప్రతి వార్తలు సమాజం పట్ల ప్రజల సమస్యపై పోరాటం చేస్తూ నాయకులకు, పాలకులకు, అధికారులకు ప్రజలకు తెలియజేస్తూ ఉన్నది. ఉన్నట్టుగా రాతలు రాస్తున్న ఏకైక పత్రిక విశాలాంధ్ర దినపత్రిక అన్నారు. వ్యాసాలు రచనలు. ప్రజలకు నిత్యం చైతన్య వంతులుగా తీర్చిదిద్దే ప్రజలకు ఉపయోగపడేలా సమాజ శ్రేయస్సుకోసం నిత్యం అహర్నిశలు పోరాడుతూ ప్రజల సమస్యలు ప్రశ్నిస్తే శత్రువు అవుతారు. ప్రశ్నించుకుంటే బానిస అవుతారు. బానిసత్వం కంటి శత్రుతమే మంచిది అంటూ ప్రజల శ్రేయస్సుకోసం నిత్యం పరిష్కారంలో ముందుంటూ ప్రజల సమస్యలు వారి సమస్యలు అంటూ కృషి చేస్తూ సమస్య లపై నిత్యం పోరాటం చేసే ఏకేక దినపత్రిక విశాలాంధ్రఅని కొనియాడారు. విశాలాంధ్ర దినపత్రిక ప్రజల్లో బాగా అభివృద్ధి చెంది ఎదగాలని ఆకాంక్షించారు.

రాయదుర్గం నియోజకవర్గం ఇంచార్జ్,విలేఖరి రఘు, హిరహాల్ మండల విలేకరి

మరి స్వామి, హనుమంతు, విరుపాక్షి, ఎర్రిస్వామి, మరెప్ప, ఈరన్న, సిపిఐ తాలూకా అధ్యక్షుడు.ఎం నాగార్జున, తిప్పేస్వామి, నరసింహులు, గురుస్వామి, ఏఐఎస్ఎఫ్ అంజి, ఏఐవైఎస్ఎఫ్ కొత్రిష్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - తాడిపత్రి : పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఆదివారము సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి రంగయ్య ఆధ్వర్యంలో విశాలాంధ్ర నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు, సిపిఐ నాయకులకు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. విశాలాంధ్ర పత్రిక ప్రజల పక్షాన నిలుస్తూ, నిజాలు నిర్భయంగా ప్రచురిస్తూ, ప్రజల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లితుందన్నారు. అంతే కాకుండా సిపిఐ పార్టీ ప్రజల పక్షాన నిలబడి చేస్తున్న ఉద్యమాలు, పోరాటాలు తదితర కార్య కలాపాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళేది విశాలాంధ్ర పత్రిక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాడిపత్రి మండల కార్యదర్శి నాగ రంగయ్య, పెద్ద వప్పూరు మండల కార్యదర్శి చింతా పురుషోత్తం, నామనాంకంపల్లి రామేశ్వర్ రెడ్డి రైతు సంఘం నాయకులు నారాయణ రెడ్డి, కొలిమి గుండ్ల సిపిఐ నాయకుడు సూరి తదితరులు పాల్గొన్నారు.

ఆకర్షితులై తమ పార్టీలో చేరారు

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నుండి బీసీ మరియు ఎస్సీ సామాజిక వర్గాల నుండి కొన్ని కుటుంబాలు శనివారం ఉరవకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీ విధివిధానాలకు ఆకర్షితులై తమ పార్టీలోనే చేరినట్లు వైయస్సార్ పార్టీ వారు ప్రకటించుచున్నారు. కానీ వారిలో తెలుగుదేశం పార్టీ కానీ మరియు ఇతర పార్టీలు కానీ చెందినవారు కాదని, వారు వ్యక్తిగత సమస్యల వలన కొందరిపై ఉన్న చిన్న చిన్న కేసులు, సాకులు చూసి కేసుల నుండి విముక్తి కల్పిస్తామని ఆశపెట్టి మరియు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సాగుభూములు ఇప్పిస్తామని ఆశపెట్టి వారు పార్టీ కండువాలు కప్పించుకున్నారు. వీరి చేరిక పట్ల తెలుగుదేశం పార్టీలో ఎలాంటి నష్టం లేదని మండల కన్వీనర్ గిడ్డి మారయ్య, తెలుగుదేశం పార్లమెంటరీ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, సినిమా రామాంజనేయులు, తిమ్మరాజు, నాగరాజు, రంగస్వామి, రాజస్వామి, తదితరులు ఆదివారం పత్రికా విలేకరుల సమావేశంలో వారు తెలిపారు.

ప్రతి కార్మికుడు సంతోషంగా జీవనం గడపాలి

విశాలాంధ్ర - తాడిపత్రి : ప్రతి బీడీ కార్మికుడు 2023 సంవత్సరం అంతయు సంతోషంగా జీవనం గడపాలని హెచ్ ఎన్ ఎస్ ఐదో నెంబర్ బీడీ ఫ్యాక్టరీ యజమాని, మాజీ కౌన్సిలర్ హెచ్ నియాజ్ భాష పేర్కొన్నారు. పట్టణంలోని చిన్న బజార్ లో ఉన్న హెచ్ఎన్ఎస్ ఐదో నెంబర్ బీడీ ఫ్యాక్టరీలో ఆదివారము నూతన సంవత్సర వేడుకల సందర్భంగా హెచ్. నియాజ్ భాషా ముద్దుల సంతానం సమామ్, హాసన్నా, ఖైజర్ నజీర్, బీడీ కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పాల్పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు, బీడీ కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు అన్నారు. ప్రస్తుతం మరలా కరోనా చైనాలో ఉధృతమైందని, మనదేశంలో కూడా సంభవి స్తుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూచిస్తున్నాయి. కావున ప్రతి ఒక్కరు అశ్రద్ధను విడనాడి మాస్కు ధరించా లని, పరిసరాల పరిశుభ్రత, పాటించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బీడీ కార్మికులు పాల్గొన్నారు.

అసత్యాలు ప్రచారం చేస్తే సహించేది లేదు

విశాలాంధ్ర - డి.హీరేహాళ్ : రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు రాయ దుర్గం శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకలేక లేని పొని అబాండాలు వ్రాస్తున్న ఒక పత్రిక వారు రెండు కళ్లు ఉండి చూడలేని మీరు మండలంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి నిజమైన రాతలు వ్రాస్తే సమాజం గర్వహిస్తుందని వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ అర్థం లేని అసత్యా లను వ్రాస్తూ లేని పోని ఆరోపణలు ప్రచారం చేయడం సరికాదని ఆయన అన్నారు. డి.హిరేహాల్ మండల పరిధిలోని గ్రామాలలో జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వార మంజూరు అయినా నిదులతో మరి యు గ్రామ సచివాలయలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు, మరియు గ్రామాల వీధిలోని చేపడుతున్న సిసి రోడ్లు వాటి కొసం ఇసుకను రెవెన్యు ఆదికారి మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి దగ్గరా అనుమతి పొందిన వా ట్రాక్టర్ల ద్వార మాత్రమే అయా గ్రామానికీ ఇసుకను పంపిస్తున్నారని, ఏదో చేతిలో ఒక పెన్ను, పత్రిక ఉంది అని ఇష్టానుసారము రాస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆ పత్రిక వారికి హెచ్చరించారు. మీరు నిజమైన పత్రికలో నిజమైన వార్తలు రాస్తే సమాజము మరియు ప్రజలు హర్షిస్తారని, నీకు దమ్ము ధైర్యం ఉంటే ఇక్కడి నుండి కర్ణాటకకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని రాస్తున్న నువ్వు మండలంలో ఒక్క ట్రాక్టర్ నైన కర్ణాటకకు తరలిస్తుంటే పట్టుకొని మీరే పోలిస్ స్టేషన్లో అప్పగించవచ్చని, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క ట్రాక్టర్ కూడా ఇసుకను కర్ణాటకకు తరలించిన సందర్భము ఘటనలు ఎక్కడ ఈ రోజు కూడా జరగలేదని, అలాంటిది మీరు ఒక ప్రతిపక్ష నాయకుడి అండదండలతో కళ్ళుండి అభివృద్ధిని చూడలేని మీరు ఇలాంటి పనికిమాలిన వార్తలు రాస్తే ఖబడ్దార్ సహించమని హెచ్చరించారు. నకిలీ పత్రిక పేరుతో అబద్ధపు వార్తలు రాస్తే అబాండాలు వేస్తే తరిమికొట్టే రోజులు వస్తాయ న్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు ఇవ్వాలని, నిరంతరం తపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి సీఎం వైయస్ జగన్మోహన్‌ని, మంత్రులను కలిసి వినతి పత్రాలు అందించారన్నారు.నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజా సమస్య లను పరిష్కరిస్తున్నారన్నారు. ఎమ్మెల్యేపై మరియు ప్రభుత్వంపై, నాయకులపై తప్పు దు ప్రచారం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. అనంతరం తప్పుదు ప్రచారం చేసిన పత్రిక మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఏడాదిలో ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - శింగనమల : తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియ మించి నేటికి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా దండు శ్రీనివాసులు రాష్ట్ర ప్రజలం దరికీ శుభాకాంక్షలు తెలియజే శారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో నిరుపేద యువతి యువకుల వివాహాలకు తోడుగా నేనున్నా నంటూ పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం తనవంతుగా చేశానని, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ప్రమాదానికి గురైతే వారికి మెరుగైన వైద్యం అందించి ఆర్థిక సహా యం అందజేయడం, హెల్త్ క్యాంప్‌లు నిర్వహించడం, కరోనా వైరస్ తో తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థుల చదువు కొరకు ఆర్డిటి సంస్థకు తన వంతుగా ఆర్థిక సహాయం అందజేయడం, కరోనా విజృంభిస్తున్న సమయంలో ఆక్సిజన్ కొరకు ఆర్డిటి సంస్థకు విరాళం అందజేయడం, అన్ని మతాలను గౌరవిస్తూ మండల వ్యాప్తంగా హిందూ దేవాలయాలకు, ముస్లిం మసీదులకు, క్రైస్తవ చర్చిలకు, తన వంతుగా ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానంఏ బాధ్యతలు అప్పజెప్పిన వాటిని దిగ్విజయంగా ప్రజల సహకారంతో నిర్వహించానన్నారు. యువతకు రాజకీయ అవకాశాలు కల్పించాలనే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో ప్రజల సహకారంతోముందుకు సాగిపోతున్నానన్నారు. ప్రజలందరికీ మిత్రులకు శ్రేయోభిలాషు లకు శింగనమల మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఇది పేదల ప్రభుత్వం

విశాలాంధ్ర - రాప్తాడు : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం అనంతపురం రూరల్ మండలం, రాప్తాడు మండలాల్లో ఏర్పాటు చేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నా రు. రూరల్ మండలంలోని కార్యక్రమం లో వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ...గత ప్రభుత్వంలో మండల కార్యాలయాలకు వెళ్లి పింఛన్ల కోసం పడిగాపులు కాసేవారని, వృద్ధులు, వికలాంగులు పింఛన్లు తీసుకోవాలంటే చుక్కలు కనిపించేవ న్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయిన తర్వాత వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతినెలా 1వ తేదీ వచ్చిందంటే చాలు తెలవారకముందే ఇంటింటికి వెళ్లి పింఛన్లు ఇస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం. కులాలు, మతాలు, పార్టీలు అనేది చూడకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా సాయం చేసే పెద్ద మనసు ఉన్న జగనన్న ప్రభుత్వం ఇదన్నారు. చంద్రబాబు లేనిపోని విమర్శలు చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నాడని, దాన్ని ప్రజలు నమ్మే పరిస్థితులు లేరన్నారు. మొన్నటి ఎన్నికల్లో మన చేతిలో 26 వేట ఓట్లతో ఓడిపోయిన శ్రీరాం వస్తే ప్రకాష్‌రెడ్డిని ఊరు విడిపిస్తానంటాడు.మూడో కన్ను తెరిస్తే నేను భస్మం అవుతానంట. నన్ను భస్మమే చేయి... ప్రజలందరినీ కాపాడు. ఈ సంక్షేమ పథకాలన్నీ ఇస్తామని ఎందుకు చెప్పడం లేదని విమర్శించారు. కాలవ శ్రీనివాసులు ఏమో వలంటీర్లను, సచివాలయాలను రద్దు చేస్తామంటున్నాడు. అధికారం ఉన్నన్ని రోజులు చూశాం. రాప్తాడు, ఆత్మకూరు మండలం, అనంతపురం రూరల్ మండలంలో హత్యలు చేసిరి, దుర్మార్గాలు చేసిరి, పేదోళ్ల భూములను పీక్కున్నారు. జాకీ కోసం, ఇళ్లకోసం అని భూములు లాక్కున్నారు. వారికి డబ్బులు కూడా ఇవ్వకపోతే మనం వచ్చిన తర్వాత భూములు కోల్పోయిన వారందరికీ డబ్బులు ఇప్పించామన్నారు.మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు మరియు అధికారులు పాల్గొన్నారు.

సిపిఐ నాయకులకు పుష్పగుచ్చాలతో సన్మానం

విశాలాంధ్ర- శింగనమల : జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి. జగదీష్, జిల్లా కార్యదర్శి సి,జాఫర్ లను శింగనమల మండల సిపిఐ కార్యదర్శి తరిమెల రామాంజనేయులు, బుక్కరాయసముద్రం మండల కార్యదర్శి మర్రి స్వామిల ఆధ్వర్యంలో పుష్పగుచ్చాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజశారు. అనంతరం తరిమెల రామాంజనే యులు, మరి స్వామిలు మాట్లాడుతూ 2023 సంవత్సరం ప్రజలందరూ కలిసిమెలసి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి రంగయ్య, ఓబిరెడ్డి, నల్లప్ప, స్వర్ణాగప్ప, శ్రీనివాసులు, దుబ్బన్న, పెద్దన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ లబ్ధిదారులలో వెల్లువిరిసిన ఆనందం

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల పరిధిలో ఉన్న గడేకల్ గ్రామ

సచివాలయంలో విడపనకల్ ఎంపిపి కరణం పుష్పావతి భీంరెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా మరియు వైయస్సార్ పెన్షన్ లబ్ధిదారులకు ఈ నెల నుంచి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి 250 రూపాయలు చొప్పున పెంచి,మొత్తం 2750 రూపాయలు పంపిణీ చేస్తున్నా శుభ సందర్భంగా లబ్ధిదారుల సమక్షంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా మండలంలో ఉన్న వలు గ్రామాలలోని పెన్షన్ లబ్ధిదారులకు వైయస్సార్ పెన్షన్లను ఇంటింటికి వెళ్లి వైఎస్సార్సీపీ గ్రామ కన్వీనర్లు మరియు వాలంటీర్లు వైయస్సార్ పెన్షన్లు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు కరణం భీమిరెడ్డి, గడేకల్ గ్రామ సెక్రటరీ సోమయ్య, వైఎస్సార్సీపీ గ్రామ కన్వీనర్లు తిమ్మాపురం రాముడు, బుద్దే ప్రసాద్, ఉమాశంకర్, బెల్లగుండ్ల ప్రతాప్ రెడ్డి, మేకల జ్యోతి, తలారి రంగమ్మ మరియు వాలంటీర్లు కలిసి ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. వైసిపి నాయకులు హంపయ్య, మాళ్యం తిక్కన్న, గోరవ ఎర్రిస్వామి, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

అనాథ పేదలకు అన్నదానం

విశాలాంధ్ర - రాయదుర్గం : రాయదుర్గం పట్టణంలోని అనాథ నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం వీ ట్రస్ట్ నిర్వా హకులు విజయ్ కుమార్ అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూఅనాథలను, పిల్లలు వదిలివేసిన వృద్ధులను, వికలాంగుల ను, రోడ్డు ప్రక్కన నివసించేవారికి, బిక్షగాళ్లను, యరకుల, యానాది లను, మంచం మీద ఉన్నవారిని గుర్తించి అలాంటి వారికి అన్నదానంచేసి ఆదుకోవాలని మా ట్రస్టు యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. పట్టణంలోని, రోడ్లపై ఒక్క పూట అన్నం కోసం ఎదురు చూస్తున్నటువంటి, అనాథలకు, అబగ్యులకు, వికలాంగులకు, వృద్ధులకు వారి వద్దకే వెళ్లి, దాత బి, ప్రణీత్ నాయుడు మంచి మనసుతో ఈరోజు కొంతమంది కడుపు, నింపడం చాలా సంతో షకరం అని తెలిపారు. దేవుడు కుటుంబాన్ని మంచి మనసుతో దీవించా లని ఆశిస్తున్నాం ప్రతి దినం అన్నం అందించాలని ఈ చిన్న సంకల్పం తో జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.విజయ్‌కుమార్, బి. నాగయ్య,వీరేష్, కొత్రెష్,పెద్దబాలయ్య,తదితరులు పాల్గొన్నారు.

కాలువ శ్రీనివాసులుని కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-గుంతకల్లు : 2023 నూతన సంవత్సరం సందర్భంగా



అనంతపురం జిల్లా పార్లమెంట్ ఇంచార్జ్ కాలువ శ్రీనివాసులుని ఆదివారం గుంతకల్లు టిడిపి తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు బి.రాము మర్యాదపూర్వకంగా కలిసి నూతన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు ఈశ్వర్,ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర - రాయదుర్గం : రాయదుర్గం పట్టణంలోని యువకుడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకున్నది. వివరాలు ఇలా ఉన్నాయి భంభం స్వామి వెళ్లే రహ దారి నివాసం ఉంటున్న శ్రీనివాస రెసిడెన్సి లాడ్జ్ యజమాని కుమారుడు అరవింద్ (22) అనే యువకుడు ఆదివారం తన ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు.సంఘటన స్థలానికి పోలీసులు సందర్శించి మృత దేహాన్ని శవ పరీక్షకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి డిగ్రీ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్యకి ఎందుకు పాల్పడ్డాడు కోణంలో పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-ఓబుల్‌దేవుల చెరువు: మండల పరిధిలోని ఇనగలూరు గ్రామపంచాయతీలో 267 సర్వేనెంబర్ లో దాదాపు 1000 ఎకరాల ప్రభుత్వ భూమిలో నిన్నటి దినం రియల్ ఎస్టేట్ మాఫియా ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా మట్టని తరలిస్తున్న ప్రభుత్వ యంత్రాంగం చోద్యం చూస్తూ కనులున్నా చూడలేని పరిస్థితిలో వివరిస్తున్నారని సిపిఐ పుట్టపర్తి నియోజకవర్గం కార్యదర్శి ఆంజనేయులు ఆదివారం పత్రిక విలేకరుల సమావేశంలో ఆరోపించారు. పెద్ద ఎత్తున ఓడిసి మండల వ్యాప్తంగా భూ కబ్జాలు అక్రమ మట్టి తరలింపు జరుగుతున్న పట్టించుకునే అధికారులే కరువయ్యారని, లేకపోతే అధికారులు రియల్ ఎస్టేట్ మాఫియా తో కుమ్మక్క ఎరా అని ప్రశ్నించారు. సామాన్యులకు అనేక ఇబ్బందులు గురి చేస్తున్న అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు గాని బడా బావులు ఏం చేసినా కూడా పట్టించుకోకుండా చూసి చూడనట్లు వివరించడం సిగ్గుచేటు అని, ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకోవాలని, లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చలపతి నాయుడు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పూల శ్రీనివాసులు, సుధాకర్ కృష్ణారెడ్డి, దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

రైతులపై రాజకీయ జూదం ఆపండి

విశాలాంధ్ర-లేపాక్షి: కష్టనష్టాలను వదిలి నిరంతరం శ్రామికునిగా పచ్చని పంటలు పండించే రైతన్నలు గిట్టుబాటు ఆర్థిక ప్రయోజనం లేక ఇబ్బందులకు గురవుతున్న తరుణంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం స్వార్థ రాజకీయాలకు రైతులపై రాజకీయ జూదం చేస్తున్నాయని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు కాటమయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం లేపాక్షి లోని ఆర్టెహెచ్ ఫంక్షన్ హాల్ లో రైతు సంఘం జిల్లా కార్యదర్శి జేవి.రమణ ఆధ్వర్యంలో హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు మండలాలతో రైతు సంఘం సభ్యత్వాలు మండల కమిటీలు రైతన్నల సమస్యలు స్థానిక రైతు పరిస్థితుల పై పోరాటాలకు సిద్ధమయ్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులే రాజులు రైతుల సంక్షేమానికి కృషి చేస్తామని రైతు కుటుంబం నుండి వచ్చానని చెప్పిన ముఖ్యమంత్రి. ఈరోజు రైతుల సంక్షేమానికి సున్నా చుట్టాడని చెప్పడంలో ఆశ్చర్యం లేదన్నారు. విచ్చలవిడిగా ఎరువులు క్రిమిసంహారక మందులు సాగు విత్తనాలు ధరలు పెంచి రైతులపై పెను భారం మోపాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అహర్నిశలు కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతూ చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏం చేస్తున్నాడని వారు ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం రైతులు వ్యతిరేక ప్రభుత్వంగా మారిందని దేశవ్యాప్తంగా 60 శాతం మంది రైతన్నలు ఉంటే ఆ రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ రైతు వ్యతిరేక విధానాల చట్టాలు తేవడం వల్ల ఈరోజు రైతులు కోలుకోలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. రైతుల సంక్షేమాన్ని పట్టించుకోకపోతే భవిష్యత్తులో జీవన విధానమే కష్టంగా మారే అవకాశం లేకపోలేదు ఆగ్రహించారు. ప్రస్తుతం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో రైతన్న ధాన్యం లాభాల బాటలో నడుస్తుంటే రైతు మాత్రం నష్టాలను మూట కట్టుకోవడం ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానమే కారణమన్నారు. రాష్ట్రంలో పాడి పరిశ్రమ పట్టు పరిశ్రమ బలంగా ఉన్నప్పటికీ

ప్రభుత్వం సాయం అందక రోజురోజుకు తగ్గుతుందన్నారు. ప్రైవేటు కంపెనీ ప్యాకెట్ పాలు 60 రూపాయలు అయితే నాణ్యంగా రైతు వేసే పాలు 20 రూపాయలని మండిపడ్డారు. నల్ల చట్టాలపై పోరాడినప్పుడు ఢిల్లీ నడిరోడ్డులో ఎంతోమంది రైతన్నలను పై పోలీసు లాఠీలు అధికార పార్టీ నాయకుల కార్లతో తొక్కించిన ఘనత ఈ కేంద్ర ప్రభుత్వాలకు దక్కుతుందన్నారు. రైతాంగం కోసం అప్పులు చేసిన రైతుల ఆత్మహత్యలు ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు శాపనార్థాలుగా మారి భవిష్యత్తులో తప్పక ఓటమి వరిస్తుందని జోష్యం చెప్పారు. అనంతరం స్థానిక రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని. గ్రామీణ ప్రాంతాల నుండి రైతన్నలు ఈ సంఘంలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు పొంది వారి సమస్యలను తీర్చుకోవడానికి సంఘం నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు గోవింద్ రెడ్డి, జిల్లా కార్మిక సంఘం సహాయ కార్యదర్శి చలపతి, సిపిఐ చిలమత్తూరు సహాయ కార్యదర్శి బాలచంద్ర, నాయకులు, కార్యకర్తలు, మూడు మండలాల రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ ఎమ్మెల్యే నివాసం నందు ఆదివారం

ఆంగ్ల సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ నివాసంలో జనాలు కిక్కిరించారు. నూతన సంవత్సరం సందర్భంగా అదే రోజే ఆయన పుట్టినరోజు వేడుకలు అయినందున నియోజకవర్గ వ్యాప్తంగాను 5 మండలాల్లోనూ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అందరూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఎమ్మెల్యేని మర్యాదపూర్వ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

విశాలాంధ్ర నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-అమదగూరు: స్థానిక మండల కేంద్రంలోని వలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజల సమక్షంలో విశాలాంధ్ర నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వలు పార్టీల నాయకులు మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక అక్షరాక్షరం అభ్యుదయం ప్రతి వార్తలు సమాజం పట్ల ప్రజల సమస్యపై పోరాటం చేస్తూ నాయకులకు పాలకులకు అధికారులకు ప్రజలకు తెలియజేస్తూ, ఉన్నది ఉన్నట్టుగా రాతలు రాస్తున్న ఏకైక పత్రిక విశాలాంధ్ర దినపత్రిక అన్నారు. వ్యాసాలు రచనలు. ప్రజలకు నిత్యం చైతన్య వంతులుగా తీర్చిదిద్దే ప్రజలకు ఉపయోగపడేలా సమాజ శ్రేయస్సుకోసం నిత్యం అహర్నిశలు పోరాడుతూ ప్రజల సమస్యలు ప్రశ్నిస్తే శత్రువు అవుతారు ప్రశ్నించుకుంటే బానిస అవుతారు బానిసత్వం కంటే శత్రుతమే మంచిది అంటూ ప్రజల శ్రేయస్సుకోసం నిత్యం పరిష్కారంలో ముందుంటూ ప్రజల సమస్యలు వారి సమస్యలు అంటూ కృషి చేస్తూ సమస్యలపై నిత్యం పోరాటం చేసే ఏకైక పత్రిక విశాలాంధ్రఅని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర అమడగూరు మండల రిపోర్టర్ లక్ష్మీపతి,వైసిపి మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, సర్పంచ్ షబ్బీర్ భాష, సుధాకర్ రాజు, బావా జాన్, బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మేకల శ్రీనివాసులు, సీనియర్ నాయకులు ఐ రాము, మండల అధ్యక్షుడు ఉత్తప్ప, సుబ్బిరెడ్డి, వేమ నారాయణ, ఐ. లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తనకల్లు: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై రాంభూపాల్ యాదవ్ 2023 విశాలాంధ్ర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల పక్షాన కార్మికులు కర్షకుల పక్షాన వారి సమస్యలను తెలుగులోకి తెచ్చి పరిష్కరిస్తూ సమాజానికి ఉపయోగపడుతున్న విశాలాంధ్ర దినపత్రిక ఇంకా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రంజిత్ నాయక్, నారాయణస్వామి, ఓబులేసు, వెంకటేష్, సిపిఐ మండల కన్వీనర్ రెడ్డప్ప, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు శ్రీనివాసులు, రిపోర్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర-లేపాక్షి: మండలంలోని చోళసముద్రం చౌడేశ్వరిదేవి ఆలయం వద్ద వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి పుట్టిన

రోజుతో పాటు నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం ఉదయం 250 మంది మహిళలకు చీరలు పంపిణి చేస్తారు. ఈ సందర్భంగా ఎంపిపి వెంకటరత్నమ్మ, జెడ్పిటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపిపిలు అంజిరెడ్డి, నీలావతి సర్పంచ్లు నందిని, ఆదినారాయణ, అశ్వత్తనారాయణ, మంజునాథ్, ఎంపిటీసి సభ్యురాలు ఆదినారాయణతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి శుంబాకాంక్షలను తెలియజేసారు. కార్యక్రమంకు ముందుగా ఆలయంలోని చౌడేశ్వరిదేవి. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెన్షన్ పెంపు పై హర్షం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని పదవ వార్డులో నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకొని ఆదివారం తెల్లవారుజామున 12 గంటల నుంచి ఉదయం వరకు తన వార్డులోని పింఛన్దారులకు స్వీట్లతో శుభాకాంక్షలు తెలుపుతూ,పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందని మున్సిపల్ వైస్ చైర్మన్ పెను జుర్ నాగరాజు తెలిపారు.వారు మాట్లాడుతూ నేడు ముఖ్యమంత్రి పింఛన్లను మరింత పెంచి ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు. వార్డు సమస్య లను ఎప్పటికప్పుడు ప్రజల సహాయ సహకారాలతో అధికారుల నడుమ పరిష్క రించడం నాకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చందమూరి నారాయణరెడ్డి తన 37వ వార్డులో అవ్వ తాతలకు ఇచ్చే పెన్షన్ను తెల్లవారుజాముననే పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు.

విశాలాంధ్ర-అమడగూరు: మండలం లోని వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, సర్పంచ్ షబ్బీర్ భాష మాట్లాడుతూ పెన్షన్ దారులకు 2,500 రూపాయల నుండి 2,750 రూపాయలు పెంచిన సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎంఎల్.ఏ. దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి పెన్షన్ దారులు శు భాకాంక్షలు, కృతజ్ఞతలను తెలియజేశారు.

విశాలాంధ్ర - చెన్నేకొత్తపల్లి : రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండల పరిధిలోని మేడాపురం గ్రామంలోని దళితవాడలో దళిత పింఛన్దారులు ఆదివారము జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పింఛన్లు పెంచడం పట్ల జగనన్నకు కృతజ్ఞతగా దళితవాడ వృద్ధులు వికలాంగులు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని మేడాపురం గ్రామం మేజర్ పంచాయతీ ఎస్సీ కాలనీలో ఆదివారం పండుగ వాతావరణం నెలకొంది. జగనన్న ప్రభుత్వం పెన్షన్ పెంచిన సందర్భంగా అదేవిధంగా నూతన సంవత్సరం సందర్భంగా జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేపట్టారు. ఈ సందర్భంగా కొత్తగా మంజూరైన పెరిగిన పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సాలెమ్మ గారి సాయికృష్ణ మాట్లాడుతూ దళితుల ఆర్థికంగా ఎదగాలన్నది, దళితులు ఆర్థిక అభివృద్ధి సాధిం సాధించాలన్నది ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ధ్యేయమన్నారు. జగనన్న ప్రభుత్వం పేదల పక్షపాతి అని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయమన్నారు. దళితుల ఆర్థిక అభివృద్ధి కోసం పాటుపడుతున్నది ఒక్క జగన్మోహన్ రెడ్డి అన్నారు. వాలంటీర్లు పథకాల మల్లికార్జున, మారుతిప్రసాద్ ,ఆనందప్రసాద్, ఎస్సీ కాలనీ పెద్దలు బాలన్న, సాలెమ్మ గారి పెద్దన్న, పథకాల నరసింహుడు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏకాదశికి అన్ని ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో సోమవారం నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి వేడుకల ఏర్పాట్లు సర్వం సిద్ధం అయ్యాయని ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, వైస్ చైర్మన్ కుందా చౌడయ్య ఆదివారం పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మరింత అత్యంత వైభవంగా,ముక్కోటి ఏకాదశి పండుగను నిర్వహించుటకు ముందం జలో ఉన్నామని,దాతలు,భక్తాదుల సహాయ సహకారాలతో ఈ సంవత్సరం పూల అలంకరణ భక్తాదులను ఆకర్షించే విధంగా ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. సోమవారం తెల్లవారుజామున రెండు గంటలకు ఉత్తర ద్వారము ద్వారా స్వామివారిని దర్శించుకోవచ్చునని, అదేవిధంగా దక్షిణ ద్వారమున తెల్లవారుజామున మూడు గంటల నుండి కూడా భక్తాదులు దర్శించుకోవచ్చునని వారు తెలిపారు. కరోనా నియమ నిబంధనలు ప్రకారం ప్రతి ఒక్కరూ మాస్కు ధరించి రావాలని వారు సూచించారు. దేశము, రాష్ట్రము సుభిక్షంగా ఉండాలని దేశ ప్రజలకు కరోనా లేకుండా ఆరోగ్యవంతులుగా చేయాలని,స్వామివారికి ప్రత్యేక పూజలు కూడా నిర్వహించడం జరుగుతుం దన్నారు. కావున భక్తాదులు అందరూ కూడా సమన్వయంతో లక్ష్మి చెన్నకేశవ స్వామిని దర్శించుకొని ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరారు. కార్య నిర్వహణ అధికారి వెంకటేశులు, అర్చకులు మకరంద బాబు,కోనేరాచార్యులు,భాను ప్రకాష్‌తోపాటు భక్తాదులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : పట్టణంలోని శ్రీనివాస నగర్లో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయములో సోమవారం నాడు వైకుంఠ ఏకాదశి మహోత్సవ వేడుకలను జనవరి ఒకటవ తేదీ నుండి మూడవ తేదీ వరకు మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ వారు పేర్కొన్నారు. 1వ తేదీ ఉదయం అంకురార్పణ, కలశస్థాపన, తిరుమంజన సేవ, సాయంత్రం విష్ణు సహస్ర పారాయణం, కుంకుమార్చన కలదని, రెండవ తేదీన మూల విరాట్కు పంచామృతాభిషేకం, విశేష అలంకరణ, వైకుంఠ ద్వార దర్శనము, సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణము, మూడవ తేదీ ఉదయం శాంతి హోమం కలసవుద్వాసన పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు ఉత్తర ద్వారా దర్శనం కూడా కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. దాతల సహాయ సహకారాలతో దేవాలయ అభివృద్ధి కమిటీ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున భక్తాతలందరూ కూడా స్వామివారిని దర్శించుకొని సకల సుఖశాంతులతో ఉండాలని వారు కోరారు.

అన్నదాన భవనానికి విరాళం

విశాలాంధ్ర - లేపాక్షి : లేపాక్షి లోనే దుర్గా వీరభద్ర దేవాలయ ఆవరణంలో

నూతనంగా నిర్మిస్తున్న అన్నదాన భవనానికి మాజీ ఎంపీపీ ఆనంద్ 20116 రూపాయలు గ్రామ పెద్దలకు అందజేశారు. ఆదివారం ఉదయం దుర్గా వీరభద్ర స్వామి ఒక ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మల్లన్న గారి వెంకట రవణప్ప వీరి భార్య లక్ష్మమ్మ జ్ఞాపకార్థంగా అన్నదాన కమిటీసభ్యులకుఆనందఅందజేశారు.కమిటీ సభ్యులు రాంప్రసాద్,అంజన్‌రెడ్డి, రవీంద్ర, సుబ్బప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజపరిచిన విప్లవ గీతాలు

విశాలాంధ్ర-లేపాక్షి: రైతన్నల సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక

విధానాలకు బలవుతున్న రైతులను తలుచుకుంటూ రైతన్నల సమస్యల పరిష్కారం కమ్యూనిస్టులతోనే సాధ్యమని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు విప్లవ గీతాలు పాడారు. ఆదివారం ఉదయం లేపాక్షి లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన మూడు మండలాల రైతుల సమీక్ష సమావేశంలో వేదిక మీద నుండి విప్లవ గీతాలను పడుతున్నప్పుడు రైతుల ఎంతగానో ఉత్తేజపరులై రైతు సమస్యలపై పోరాటం గొప్ప చరిత్రగా భావిస్తున్నట్టు రైతులు పేర్కొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆదివారము రోజున నూతన సంవత్సర వేడుకలను ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ తిప్పే నాయక్ కు డివిజన్ పరిధిలోని ఏడు మండలాల తహసిల్దార్లు, కార్యాలయ సిబ్బంది కార్యాలయమునకు చేరుకొని, బొకేలు, స్వీట్లు, మొక్కలు ఇస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ యూగేశ్వరి దేవికి కూడా కార్యాలయ అధికారులు, సిబ్బంది బొకేలు, పూల మొక్కలు ఇచ్చి నూతన సంవత్సర వేడుకలను తెలియజేశారు. తదుపరి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కు కార్యాలయ సిబ్బంది, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ సుబ్రహ్మణ్యంకు, టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ రాజాకు, రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ మనుసురుద్దీన్, ఎస్ఐలకు, వారి సిబ్బంది నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.ఆర్డీవో తిప్పే నాయక్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం అందరు ఆరోగ్యంగా ఉండాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేయాలని తెలిపారు. రానున్న కరోనా యందు ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, మాస్కులు తప్పనిసరిగా ధరించాలని వారు తెలిపారు.ఆయా ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర - హిందూపురం : నూతన సంవత్సర వేడుకల్లో ఏపీ అగ్రోస్ చైర్మన్ నవీన్ నిచ్చల్ ఆధ్వర్యంలో హిందూపురం పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఆదివారం 2023 నూతన ఆంగ్ల సంవత్సర సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు సమక్షంలో నూతన ఆంగ్ల సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేసి స్థానిక నియోజకవర్గ ప్రజలకు వైఎస్ఆర్సిపి నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నవీన్ నిచ్చల్ నియోజకవర్గంలోని దాదాపు 950 మంది సోదరీ సోదరులకు, కార్యకర్తలకు, నాయకులకు నూతన వస్త్రాలు(చీరలు-ప్యాంటు షర్ట్) పంపిణీ చేశారు. అదేవిధంగా హిందూపురం నియోజకవర్గంలోని పాత్రికేయులకు నూతన సంవత్సర చిరు కానుకను అందజేశారు. కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు నాయకులు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు కార్యకర్తలు తోపాటు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణం నందు ఆదివారం నూతన సంవత్సర వేడుకల సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత స్వగృహం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమెను శాల వాళ్లతోనే పుష్పగుక్షాలతోనూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మంచి రాజకీయంగ ఎదగాలని ఆకాంక్షించారు. ఆమె ప్రజలందరికీ మంచి విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు.

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సత్య సాయి జిల్లా అధ్యక్షులు మరియు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బి కే పార్థసారథికి నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

విశాలాంధ్ర - కొత్తచెరువు : నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, అధికారులు,ప్రజాప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం అధికారులు వారి కార్యాలయాల్లో కేకులు కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ బస్వంత్ కుమార్, ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి, జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఇతర ఉన్నత అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే గ్రామాల్లో సర్పంచులు, ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, వైయస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పుట్టపర్తికి వెళ్లి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.తాహసిల్దార్ రామాంజనేయరెడ్డి, ఎంపీడీవో సిద్ధారెడ్డి, సిఐ జయ నాయక్, ఎస్సై లింగన్న, ఎంపీపీ గాయత్రీ రెడ్డప్ప రెడ్డి, సర్పంచ్ రాధా నాగరాజు, వైసీపీ నాయకుడు వాల్మీకి శంకర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొత్తచెరువు: 2024లో జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తప్పక విజయం సాధిస్తుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. నూతన సంవత్సరం దినోత్సవం సందర్భంగా ఆయన కొత్తచెరువుకు విచ్చేయ డంతో పార్టీ నాయకులు,కార్యకర్తలకు ఘనస్వాగతం పలికారు. బుక్కపట్నం రోడ్డు నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ వెంకటరమణప్ప, మాణిక్యం,బాబా,టిడిపి నాయకులునాగేందర్,ప్రసాద్,గాజుల చంద్రమోహన్, బండ్లపల్లిరాజు,ఆలకుంట శ్రీనివాసులు,సైకిల్ షాప్ బాబా,ఇదైతుల్లా, లక్ష్మీనారాయణ,బాలు,సయ్యద్,రామచంద్ర,సూర్యనారాయణ,కిష్టప్ప పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: దైవానుగ్రహం ప్రజలందరికీ ఉండాలని పాస్టర్ మల్లెల రమేష్ బాబు తన ఆరాధన ప్రార్థనలో తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఎర్రగుంట లో గల హెూలీ లైట్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలతో పాటు ఆరాధన వేడుకలను మల్లెల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని వలు రాజకీయ పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి స్వగృహంలో కూడా ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి స్వగృహంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారులు, అనధికారులు, నియోజకవర్గ నాయకులు, సర్పంచులు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, చైర్మన్ లింగం నిర్మల, వైస్ చైర్మన్లు పెను పెనుజురు నాగరాజు, భాగ్యలక్ష్మి, కో ఆప్షన్ మెంబర్లు వార్డు ఇన్చార్జిలు నాయకులు, కార్యకర్తలు వందలాదిమంది ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిష్ రాజు, చిగిచెర్ల అరవింద్ రెడ్డి, కమ్మ నాగరాజా చౌదరి, దామోదర్,గోట్లూరు చంద్ర,తుంపర్తి పరమేష్, పాల్గొన్నారు.